విశాలాంధ్ర దినపత్రిక
చందా వివరాలు 16 పైసలు

	ఏజంటుద్వారా	పోస్టుద్వారా
నెలకు	రు 4-88	రు 5-20
3 నెలలకు	14-60	15-60
6 నెలలకు	29-20	31-20
సంవత్సరమునకు	58-40	62-40

ఆదివారం సంచిక 18 పైసలు

VISALAANDHRA Phone No 75301

ఉదయం

★★★ Regd No. 203

విశాలాంధ్ర

704299

పంపుటి 23 పంచిక 251 | విజయవాడ 8-12-73 శనివారం | 4 పేజీలు 16 పైసలు

5 వ పంచవర్ష ప్రణాళికకు రు. 2 వేల కోట్లు సాయం

న్యూఢిల్లీ, డిసెంబరు 7

ప్రపంచ బ్యాంకు నుండి 5 వ పంచవర్ష ప్రణాళికకు మొత్తం రు 1820 నుండి 2 200 కోట్లు సహాయం లభించగలదని ఆర్థిక మంత్రి శ్రీ వై బి చవాన్ నేడు రాజ్యసభలో చెప్పాడు. ప్రపంచ బ్యాంకు యిచ్చే సులభ షరతులపై ఋణాలు కూడా ఈ మొత్తంలో కలసి ఉన్నాయి

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ నాయకులుగా వెంగళరావు

కాంగ్రెసు పార్లమెంటరీబోర్డు నిర్ణయం : వాగ్దానాల అమలుకు కృషి చేస్తానని శ్రీ జలగం ప్రకటన

న్యూఢిల్లీ డిసెంబరు

నేడిక్కడ సమావేశమైన కాంగ్రెస్ కేంద్ర పార్లమెంటరీ బోర్డు శ్రీ జె వెంగళరావును ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ నాయకునిగా ఎంపిక చేసింది

గంటసేపు జరిగిన పార్లమెంటరీబోర్డు సమావేశానికి కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ శర్మ అధ్యక్షత వహించారు

ప్రధాని శ్రీమతి గాంధీ హోం మంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్ ఆర్థిక మంత్రి శ్రీ చవాన్ రక్షణ మంత్రి శ్రీ జగజీవన్ రామ్, వ్యవసాయ మంత్రి శ్రీ వక్కల్దీన్ అలీఅహ్మద్, పారిశ్రామికాభివృద్ధి మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శులు శ్రీ చంద్రజిత్ యాదవ్, శ్రీమతి పూర్ణిముఖర్జీ సమావేశానికి హాజరయ్యారు

శ్రీ శర్మ దీక్షితులు నిన్న ప్రధాని శ్రీమతి గాంధీని కలిసి వివిధ అభ్యర్థులకు లభిస్తున్న తోడ్పాటు గురించి తమ ఆందనలను అమెకు తెలిపారు

ప్రధానితో సమావేశం ముగిశాక కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ శర్మ నాయకత్వ సమస్యపై తుది నిర్ణయం తీసుకునేందుకు కాంగ్రెసు కేంద్ర పార్లమెంటరీ బోర్డును సమావేశపరచడానికి నిర్ణయించారు

పార్లమెంటరీబోర్డు సమావేశం ముగిశాక అధికారికార్యాలయంలో ప్రకటన వెలువరించలేదు కాని, బోర్డు శ్రీ వెంగళరావును ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ నాయకునిగా ఎంపిక చేసిందని అభిజ్ఞ వర్గాలు వెల్లడించాయి

కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీలో మొత్తం 280 మందిలో 188 మంది వెంగళరావు నాయకత్వాన్ని బలపరుస్తున్నట్లు తమ హైద్రాబాద్ సర్వకనలో శ్రీ శర్మ, శ్రీ దీక్షిత్, శ్రీమతి పూర్ణిముఖర్జీ [illegible] గొన్నట్లు తెలుస్తున్నది

తాము శ్రీ వెంగళరావు నాయకత్వాన్ని అభిలషిస్తున్నట్లు దారంతా కూడా కేంద్ర నాయకులకు స్పష్టంగా తెలిపారని భావిస్తున్నారు

శ్రీ వెంగళరావు అభ్యర్థిత్వానికి వ్యతిరేకంగా అంతకు ముందు వినిపిన మెమొరాండంతో తమకు సంబంధం లేదంటూ దాదాపు 60 మంది శాసన సభ్యులు తిరిగి కేంద్రానికి తెలపడంవల్ల కూడా వెంగళరావు నాయకుడిగా ఎంపికయ్యేందుకు అవకాశాలు మెరుగయ్యాయని భావిస్తున్నారు

కొత్తనాయకుని ఎంపిక చేయవలసిందిగా ప్రధాని శ్రీమతిగాంధీకి విజ్ఞప్తిచేస్తూ ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ ఆబ్జర్వర్ తీర్మానించిన విషయం పాలకులకు తెలిసిందే

నాయకత్వ సమస్యపై తిరిగి పార్టీ సమావేశం జరగబోదని ప్రధాని నిర్ణయమే అంతిమ నిర్ణయంగా వుంటుందని ఆ సందర్భంలోనే నిర్ణయించారు

అయితే కాంగ్రెసు కేంద్ర పార్లమెంటరీ బోర్డులోని యిరు సభ్యులు కూడా నాయకత్వ నిర్ణయదాన్యతలో పాలుపంచుకోవాలని ప్రధాని కోరినందున బోర్డు సమావేశం జరిగింది

వెంగళరావు జీవిత సంగ్రహం

నూతన ముఖ్యమంత్రిగా కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ నిర్ణయించినశ్రీ జలగం వెంగళరావు 1921 లో జన్మించారు ఈయన విద్యార్థి దశనుండే రాజకీయాల్లో పాల్గొన్నారు రజాకార్లకు వ్యతిరేకంగా నిజాం హైదరాబాదు రాష్ట్ర కాంగ్రెస్‌పార్టీ యిచ్చిన పిలుపునందుకొని రజాకార్ వ్యతిరేక ప్రచార ఉద్యమంలో ముందునిలిచి పాల్గొన్నారు

నిజాం హైదరాబాదు రాష్ట్రం భారత్ రిపబ్లిక్‌లో విలీనం అయిన తర్వాత 1948 లో మధిర తాలూకా కాంగ్రెసుకమిటీ అధ్యక్షులుగా ఎన్నికయ్యారు తర్వాత ఆయన ఖమ్మంజిల్లా కాంగ్రెస్ కమిటీకి అధ్యక్షునిగా ఎన్నిక అయ్యారు. ఖమ్మంజిల్లా పరిషత్ ప్రథమ అధ్యక్షులు ఈయనే.

గత మూడు సాధారణ ఎన్నికలలోను [illegible] నుండి రాష్ట్ర శాసనసభకు ఎన్నికయ్యారు.

1962 లో ఆయన ఆంధ్ర ప్రదేశ్ ఎంచాయితీ రాజ్ చేంబర్ అధ్యక్షులుగా రాష్ట్ర ప్రభుత్వంచే నియమింపబడ్డారు. ఆయన ఆ పదవిలో 1968 వరకూ ఉన్నారు

1969 జులైలో ఆయన ఎమ్మార్వీ సంజీవ రెడ్డి మంత్రివర్గంలో చేరారు ఆయనకు హోంశాఖ యివ్వబడింది

1972 సాధారణ ఎన్నికల తర్వాత శ్రీ నరసింహారావు మంత్రివర్గంలోకి తీసుకోబడ్డారు. 1973 జనవరిలో రాష్ట్రపతిపాలన విధించే వరకూ ఆయన శ్రీ నరసింహారావు మంత్రి వర్గంలో పరిశ్రమలశాఖా మంత్రిగా కొనసాగారు.

ఇదీలోగుట్టు

'నే చెప్పలే, దొరగారింట్లో బ్లాక్ మనీ తప్పకుండా వుంటుందని,"

డిసెంబర్ 10 వ తేదీన నూతన మంత్రివర్గ ప్రమాణ స్వీకారం

కేంద్రనాయకులతో సంప్రదింపులకు నేడేఢిల్లీ వెళ్లనున్నట్లు శ్రీ వెంగళరావు ప్రకటన

హైదరాబాద్ డిసెంబర్ 7

ఆంధ్రప్రదేశ్ లో శ్రీ వెంగళరాయు నాయకత్వాన నూతన మంత్రివర్గం ఈ నెల 10 వ తేదీ సాయంత్రం 5 గంటలకు ప్రమాణస్వీకారం చేస్తుంది

ఈ విషయాన్ని శ్రీ వెంగళరావు నేడిక్కడ పత్రికలవారికి తెలియచేశారు బలహీనవర్గాలకోసమే అన్నివర్గాలకు తనమంత్రివర్గంలో ప్రాతినిధ్యం ఇవ్వబడుతుందని ఆయన చెప్పారు

మంత్రివర్గ పక్షం సంఖ్యను తెలియచేసేందుకు ఆయన నిరాకరించారు.

నూతన మంత్రివర్గం ఏర్పాటు విషయమై అధిష్ఠానవర్గంతో తర్పించడానికి రేపు తాను ఢిల్లీ వెడుతున్నానని, తెలిపారు

మాజీ ముఖ్యమంత్రులు శ్రీయుతులు బ్రహ్మానందరెడ్డి, ఎం. చెన్నారెడ్డి, పి. వి. నరసింహారావులను ఈ రోజు కలుస్తానని శ్రీ వెంగళరావు చెప్పారు

కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డు నిర్ణయాన్ని తెలుపుకొన్న అనంతరం అవకాశం అంది మాజీ మంత్రులు, కాంగ్రెస్ శాసనసభ్యులు శ్రీ వెంగళరావును కలుసుకున్నారు.

బసిరెడ్డి హర్షం

హైదరాబాద్, డిసెంబరు 7

రాష్ట్రకాంగ్రెస్ లెజిస్లేచర్‌పార్టీ నాయకునిగా శ్రీ జలగం వెంగళరావును నిర్ణయిస్తూ కాంగ్రెస్ కేంద్రపార్లమెంటరీబోర్డు తీసుకున్న నిర్ణయంపట్ల ఆంధ్రాకాంగ్రెస్ కార్యాచరణ కమిటీ ఉపాధ్యక్షులు శ్రీ పి బసిరెడ్డి నేడిక్కడ హర్షం ప్రకటించారు

'పరిణమించిన నిర్ణయం అనుకున్నదే జరిగింది సుఖాంతంగా ముగిసేసరికా మంచిదే" అని ఆయనన్నారు.

చక్రపాణి

రాష్ట్ర పనుగ్రహను, కాంగ్రెస్‌లో ఐక్యతను కాపాడేందుకు సరైన నిర్ణయం చేయబడిందిగా" అని ఎం. పి. పి పి చక్రపాణి నేడిక్కడ ఒక ప్రకటనలో పేర్కొన్నారు

శ్రీ వెంగళరావు నాయకత్వాన రాష్ట్రంలో సుస్థిర, దృఢమైన, సంక్షేమ ప్రభుత్వం ఏర్పడగలదన్న ఆశాభావాన్ని ఆయన వెలిబుచ్చారు

రాష్ట్ర ప్రజల ప్రయోజనాల దృష్ట్యా శ్రీ వెంగళరావుకు పూర్తి సహకారాన్ని యివ్వవలసినదిగా ఆయన కాంగ్రెస్‌వాళ్ళకు విజ్ఞప్తి చేశారు.

చెన్నారెడ్డి

"కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ అభ్యర్థన మేరకు ప్రధాన మంత్రి కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డు ఒక నిర్ణయం తీసుకుంది నేను శ్రీ వెంగళరావును అభినందిస్తున్నాను" అని ప్రత్యేక తెలంగాణా' కాంగ్రెస్ ఫోరం అధ్యక్షులు శ్రీ యం చెన్నారెడ్డి నేడు ఒక ప్రకటనలో పేర్కొన్నారు

సయ్యద్ అస్కర్ హుసేన్

అఖిల భారత మైనారిటీలు, బలహీన వర్గాల సమన్వయ అధ్యక్షులు శ్రీ సయ్యద్ అస్కర్ హుసేన్ నేడిక్కడ ఒక ప్రకటన చేస్తూ "హరిజన వ్యక్తిని ముఖ్యమంత్రిగా నియమించాలని తాము కోరుకున్నప్పటికి ప్రధాన మంత్రి తీసుకున్న నిర్ణయం పట్ల నేను హర్షం ప్రకటిస్తున్నాను' అని పేర్కొన్నారు

నూతనప్రభుత్వం పట్ల తన వైఖరిని, ప్రధానమంత్రి చేపట్టిన ప్రగతిశీల చర్యలు అమలు చేయడంతోపాటు, బలహీన వర్గాలకు, మైనారిటీలకు న్యాయం చేకూర్చగలదన్న ఆశాభావాన్ని ఆయన వెలిబుచ్చారు

హయగ్రీవాచారి

రాష్ట్ర ముఖ్యమంత్రిగా "సరైన నవ్యశక్తి"ని ప్రధానమంత్రి నిర్ణయించినందుకు మాజీ మంత్రి శ్రీ హయగ్రీవాచారి హర్షం ప్రకటించారు

శ్రీ వెంగళరావు పరిపాలనాదక్షుడు, ప్రముఖ రాజకీయవేత్త సమర్థుడైన నాయకుడని ఆయన పేర్కొన్నారు

వెంగళరావు ప్రకటన

హైదరాబాద్, డిసెంబరు 7

ప్రజలకు పార్టీ చేసిన వాగ్దానాలను అమలు పరచడానికి తాను 'చిత్తశుద్ధితో కృషిచేస్తానని" నూతన కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ నాయకుడు శ్రీ వెంగళరావు నేడిక్కడ ప్రకటించారు

చిత్తశుద్ధితో మూడేళ్ల ప్రగతిశీలమైన, ప్రజా సంక్షేమ ప్రభుత్వాన్ని' ప్రజల శ్రేయస్సుకు నిర్విరామ కృషికొనసాగిస్తామనికూడా ఆయన తెలిపారు విలేకరులతో మాట్లాడుతూ ఆయన పై విధంగా హామీ యిచ్చారు

'కీలకమైన నిర్ణయాలు తీసుకునే సమయంలో ప్రజాతంత్ర వ్యవస్థలో వ్యక్తిగత అభిప్రాయాలను స్వేచ్ఛగా వ్యక్తీకరించుకోవచ్చు అయితే ఈ సందర్భంగా ఎవ్వరివల్ల కాని దురభిప్రాయంతలెత్తకూడదు కాబట్టి బాధ్యతను నాతో పంచుకోవలసిందిగానూ, ప్రజా ప్రయోజనాలదృష్ట్యా సహకారపూరిత సౌహార్ద వాతావరణాన్ని నెలకొల్పడంలో నాతో సహకరించవలసిందిగానూ నేను ప్రతి ఒకరికీ చిత్తశుద్ధితో విజ్ఞప్తిచేస్తున్నాను " అని ఆయన అన్నారు

తనపై విశ్వాసం ప్రకటించిన ఆంధ్రప్రదేశ్ ప్రజలకు, సహచరులకు, లెజిస్లేటర్లకు, పార్లమెంటు సభ్యులకు పెద్దలకు కాంగ్రెస్ అధిష్ఠానవర్గానికి, ప్రధానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

పార్లమెంటరీబోర్డ్ నిర్ణయం తెలియజేత

హైదరాబాద్, డిసెంబరు 7

రాష్ట్రకాంగ్రెస్ లెజిస్లేచర్‌పార్టీ నాయకునిగా శ్రీ వెంగళరావు నియమకంపై ప్రధాని నిర్ణయాన్ని కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ శంకరదయాళ్‌శర్మ అధికారయుతంగా తెలియచేశారు

కాంగ్రెస్ లెజిస్లేచర్‌పార్టీ కార్యదర్శి శ్రీ యం. నారాయణరెడ్డికి పై మేరకు శ్రీ శర్మ ఒక సందేశాన్ని పంపారు

పార్టీ విధానాలను, కార్యక్రమాలను అమలుపరచటంలో శ్రీ వెంగళరావుకు కాంగ్రెస్ పాదులందరు పూర్తి సహకారమివ్వగలరన్న ఆశాభావాన్ని శ్రీ శర్మ పై సందేశంలో వ్యక్తం చేశారు

గవర్నర్‌తో నారాయణరెడ్డి భేటి

రాష్ట్ర కాంగ్రెస్ లెజిస్లేచర్‌పార్టీ కార్యదర్శి శ్రీయం నారాయణరెడ్డినేడుగవర్నర్‌ను కలుసుకొని, లెజిస్లేచర్‌పార్టీ నూతన నాయకునిగా శ్రీ వెంగళరావు ఎన్నికయినట్లుతెలియచేశారు

గవర్నర్ తన ప్రత్యేక దూతద్వారా తన నివేదికను రాష్ట్రపతికి రేపు పంపుతారని విశ్వాసనీయ వర్గాలు తెలిపాయి

రాష్ట్రంలో 77 బోగస్ అనాథశరణాలయాలు

తూ. గో. జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి సస్పెన్షన్

హైదరాబాదు, డిసెంబరు 6

ప్రస్తుతం రాష్ట్రంలో 77 బోగస్ అనాథ శరణాలయాలు, బోర్డింగులు, హాస్టళ్ళు ఉన్నట్లు తెలియ వచ్చింది

షెడ్యూల్ కులాల, జాతుల విద్యార్థులు వీటిలో వున్నట్లు తప్పుడు సమాచారం చూపుతూ ప్రభుత్వం నుంచి స్కాలర్ షిప్పులు గుంజుకుంటున్నారని రాష్ట్ర గవర్నర్ సలహాదారు శ్రీ కరీన్ నేడిక్కడ పత్రికా సమావేశంలో వెల్లడించారు.

ఒక్కతూర్పుగోదావరిజిల్లాలోనేయిలాంటి బోగస్ అనాథ శరణాలయాలు హాస్టళ్లు 64 వున్నాయని, పశ్చిమగోదావరిజిల్లాలో 11 వున్నాయని, కృష్ణాజిల్లాలో ఒకటి, గుంటూరు జిల్లాలో ఒకటి ఉన్నాయని ఆయన వివరించారు

ఈ విషయమై సి ఐ డి వేరపరిశోధన శాఖ వారు దర్యాప్తు జరిపారని, ఈ సంక్షేమ సంస్థల తూర్పు గోదావరి జిల్లా సాంఘిక సంక్షేమ అధికారిని సస్పెండ్ చేయడం జరిగిందని శ్రీ కరీన్ తెలిపారు.

బొగ్గు సరఫరాకు ప్రాంతీయ సైన్యం

న్యూఢిల్లీ, డిసెంబరు7

బొగ్గు కొరత వల్ల ఉక్కు ఫ్యాక్టరీలు మూసివేయవలసిన ప్రమాదాన్ని నివారించేందుకుగాను బొగ్గు సరఫరా చురుకుగా హేగడానికి గాను ప్రాంతీయ సైన్యం [illegible] తీసుకోవాలని ఉక్కు, గనుల శాఖ మంత్రి శ్రీ టి ఏ పాయ్ నేడు రాజ్యసభలో చెప్పారు

బిలాయ్, దుర్గాపూర్ ఉక్కు కర్మాగారాలు మూతపడే ప్రమాదం ఏర్పడిందని వచ్చిన వార్తలపై రాజ్యసభలో సభ్యులు వేసిన ప్రశ్నలకు సమాధానం చెబుతూ మంత్రి పై విధంగా చెప్పారు.

బొగ్గు కొరతకు బాధ్యతను ఒకమంత్రిత్వశాఖ మరోమంత్రిత్వశాఖపైన తోసి తప్పించుకుంటూండటాన్ని సభ్యులు దుయ్యబట్టారు ఒక మంత్రి బొగ్గు ఉత్పత్తి బాగానేవుంది కాని, బొగ్గు సరఫరాయే చురుకుగా సాగటం లేదని చెప్పగా, మరొక మంత్రి సరిగ్గా అందుకు వ్యతిరేకంగా చెప్పారు

రేపు సోమవారంనాడు తిరిగి సమావేశమైనప్పుడు రైల్వే, బొగ్గు, ఉక్కు శాఖల మంత్రులు సమావేశమై ఒక పరిష్కార మార్గాన్ని నిర్ణయించి ప్రకటిస్తారన్న హామీని ఇవ్వాలని సోషలిస్టుపార్టీ సభ్యులు శ్రీ ఎస్. ఎం. గోరే డిమాండ్ చేశారు

బొకారో ఫ్యాక్టరీలో ఉక్కుపాళాల ఉత్పత్తి

న్యూఢిల్లీ, డిసెంబరు 7

వచ్చేనెల ప్రారంభంలోనే బొకారో ఉక్కు ఫ్యాక్టరీ నుండి ఉక్కు పాళాలు బయటికి వస్తాయని భారత ఉక్కు సంస్థ చైర్మన్ శ్రీ ఎం. ఎ వదూద్‌ఖాన్ నేడు లోక్కడ పత్రికలవారికి చెప్పారు

ప్రస్తుతం 17 లక్షల టన్నుల ఉత్పాదక శక్తి కలిగిన బొకారో ఉక్కు ఫ్యాక్టరీ యింతవరకు దుక్కు ఇనుము మాత్రమే ఉత్పత్తి చేస్తూంది.

వచ్చే నాలుగు వారాల్లోనే బొకారోఉక్కు ఫ్యాక్టరీలోని ఉక్కుబిల్లెట్ల తయారీ ప్రారంభిస్తుందని వదూద్‌ఖాన్ చెప్పారు.

ఐదవ ప్రణాళికాంతానికి ఫ్యాక్టరీ ఉత్పాదక శక్తి 475 లక్షల టన్నులకు విస్తృతపరచబడుతుంది.

సోవియట్ యూనియన్ ఆర్థిక, సాంకేతిక సహాయంతో ఈ ఫ్యాక్టరీ ఉత్పాదక శక్తి అరవ ప్రణాళికాంతానికి గాని, సప్తమ ప్రణాళిక ప్రారంభానికి గాని కోటి టన్నుల ఉక్కు ఉత్పత్తిచేస్తుందని అయన తెలిపారు.

యంత్ర పరికరాల రంగంలో సహకారం

జెకొస్లావేకియా వాంఛిస్తున్నట్లు హ్యూసాక్ వెల్లడి

బెంగుళూరు, డిసెంబరు 7

యంత్ర పరికరాలు కంప్యూటర్లకు సంబంధించిన సాంకేతిక పరిజ్ఞానం, యంత్ర పరికరాలకు సంబంధించిన పరిశోధనరంగం రంగంలో భారతదేశంతో తమ దేశం పెద్ద యెత్తున భాగస్వామ్యం వాంఛిస్తోందని [illegible] నేడిక్కడ చెప్పారు

నేటి ఉదయం ఆయన ప్రభుత్వ రంగ పరిశ్రమ అయిన భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్‌ను, హిందుస్థాన్ యంత్ర పరికరాల ఫ్యాక్టరీని సందర్శించారు ఈ రెండు పరిశ్రమలలోను గల ఉన్నత సాంకేతిక ప్రమాణాలకు ఆయన ప్రశంసలు తెలియజేశారు.

కోకా కోలా కంపెనీకి విదేశ మారక ద్రవ్యం

లోక్‌సభలో విమర్శ

న్యూఢిల్లీ, డిసెంబరు 7

కోకా కోలా తయారీకి కావలసిన వనరుల కొనుగోలుకుగాను కోకా కోలా కంపెనీకి రు 18 లక్షల విలువగల విదేశీ మారక ద్రవ్యం మంజూరు చేయటాన్ని నేడు లోక్‌సభలో సభ్యులు తీవ్రంగా విమర్శించారు

ప్రభుత్వ ఎగుమతి దిగుమతి విధానానికి అనుగుణంగానే ఈ అనుమతివ్వడం జరిగిందని సమర్థించుకోవడానికి ప్రభుత్వం అవస్థపడింది

ప్రశ్నోత్తరాల సమయం గంటసేపటి లోని అర్ధగంటపాటు ఈ విషయం పైననే తీవ్ర వాగ్వివాదం సాగింది మరొకప్రశ్నను స్పీకర్ తీసుకోవిషయంలో జాప్యం జరుగుతూనే ఉండేది.

దేశంలోని మిగతా కూల్‌డ్రింక్స్‌ఫ్యాక్టరీలకు ఎలువంటి విదేశీ మారక ద్రవ్యమూ అనుమతివ్వలేదని, ఈ విదేశీమారక ద్రవ్యానికి గడ్డుగావున్న ఈ రోజుల్లో ఈ ఒక్కకోకా కోలా కంపెనీకి మాత్రంయింత పెద్దమొత్తం విదేశీమారక ద్రవ్యాన్ని ఎగుమతి-దిగుమతుల కార్పొరేషన్ ఎలా యిచ్చిందో అర్థంచేసుకోలేకపోతున్నామని సభ్యులంతా అన్నారు

యుగోస్లావియా ప్రతినిధి వర్గం ఢిల్లీ రాక

న్యూఢిల్లీ, డిసెంబరు 7

యుగోస్లావియా సోషలిస్టు ఎలియన్స్ పార్టీ అధ్యక్షుడు పెర్ట్‌కోమిలతోవిక్ నాయకత్వాన నలుగురు సభ్యులతోకూడిన ప్రతినిధి వర్గం నేటి ఉదయం బొంబాయి నుండి ఢిల్లీ వచ్చింది

కాంగ్రెసు అధినేత శ్రీ యస్ డి శర్మ విమానాశ్రయంలో ప్రతినిధివర్గానికి స్వాగతం యిచ్చారు

కాంగ్రెసు ఆహ్వానంపై యిప్పటికి వచ్చిన యుగోస్లావియా ప్రతినిధివర్గం ఢిల్లీలో ఐదురోజులు వుంటుంది. ప్రతినిధి వర్గం ఢిల్లీ వచ్చిన వెంటనే రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరిని [illegible] [illegible] సోషలిస్టు ఎలియన్స్ పార్టీ ఏర్పడింది. యుగోస్లావియా అధికారపార్టీ [illegible] యూ పార్టీకి ప్రజలలో బిస్తృత ప్రాతిపదిక వుంది.

ప్రతినిధివర్గంలో డి పెరిసిక్, డి. కాకొస్నిడిక్, డి తుకావిక్ వున్నారు.

"సాగర్ సమ్రాట్" కొనుగోలుపై పరిశీలనకు హామీ

లోక్‌సభలో మంత్రిచ

న్యూఢిల్లీ, డిసెంబరు 6

సముద్ర తీరంలో నూనె త్రవ్వకానికై జపాన్‌వద్ద డ్రిల్లింగ్ ప్లాట్‌ఫారం "సాగర్ సమ్రాట్" కొనుగోలు విషయంలో చేసిన నిర్ణయం సక్రమమైనదో కాదో శాస్త్ర వ్యక్తిగతంగా పరిశీలిస్తానని నేడు లోక్‌సభలో పెట్రోలియం మంత్రి శ్రీ డి కె బారువా విమర్శకులకు హామీ యిచ్చారు

దాని కొనుగోలు విషయంలో అధికారుల నిర్వహించిన పాత్రపై విచారణ జరిపేందుకు ఆయన వ్యతిరేకత తెలుపుతూనే, అటువంటి విచారణ జరపడం ఎంతవరకు న్యాయసమ్మతమో పరిశీలిస్తానని కూడా తెలిపారు.

అరబ్‌దేశాల్లో భుట్టో పర్యటన

న్యూఢిల్లీ, డిసెంబరు 7

పాక్ ప్రధాని భుట్టో వచ్చే రోమ, మంగళ, బుధవారాలలో అబూధాబి, దుబాయ్, బహరిన్, కాటార్‌లలో పర్యటిస్తారు

ప్రణాళికా సంఘ సభ్యుడు మిన్హాస్ రాజీనామా

న్యూఢిల్లీ, డిసెంబరు 7

ఐదవ పంచవర్ష ప్రణాళిక ముసాయిదాలో దేశంలో సమీకరించవలసిన వనరుల అంచనాల పైన, వాటికి సంబంధించిన ఇతర అంశాల పైన ఏర్పడిన అభిప్రాయ భేదాల కారణంగా ప్రణాళికాసంఘ సభ్యుడు డాక్టర్ బి ఎస్. మిన్హాస్ రాజీనామా యిచ్చారు

మిన్హాస్ తన రాజీనామాను ప్రధాని ఇందిరాగాంధీకి బదలాయించారు

మిన్హాస్ ప్రస్తుతం ఢిల్లీలోలేరు రేపు లోక్కడికి ఆయన వస్తారు

ప్రణాళిక పెట్టుబడుల పరిమితి, అందుకు కావలసిన వనరులను సమీకరించడంలో దేశానికి గల శక్తి విషయంలో ప్రణాళికా సంఘంలోని యితర సభ్యులతోను, గోధుమలు, తదితర నరుకుల లోకు వ్యాపారాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకోనే విషయంలో ప్రణాళికామంత్రి శ్రీ డి పి ధార్‌తోను ఆయన విభేదించిన విషయం కొన్నిమాసాల క్రితమే బహిర్గతమైంది

అయితే డాక్టర్ మిన్హాస్ రాజీనామాను రేపు లోక్కడ జాతీయాభివృద్ధి మండలి సమావేశం జరగనున్నప్పటికి, ప్రధాని ఆమోదించవచ్చును

రాజ్యసభలో ప్రస్తావన

ప్రణాళికా సంఘ సభ్యులు శ్రీ బి ఎస్ మిన్హాస్ రాజీనామా చేసినట్లు వచ్చిన వార్తలను నేడురాజ్యసభలోసభ్యులుప్రస్తావించారు

ఇతర సభ్యులలో శ్రీ మిన్హాస్‌కుగల విభేదాలకు సంబంధించిన పూర్తి వివరాలను సభముందుంచాలని సభ్యులు కోరారు.

5 వ పంచవర్ష ప్రణాళిక ముసాయిదాపై శ్రీ మిన్హాస్ అభిప్రాయాలను సభకు, జాతీయ అభివృద్ధి మండలికి తెలియచేయాలని కాంగ్రెస్ సభ్యులు శ్రీ చంద్రశేఖర్ జనసంఘ సభ్యుడు శ్రీ పీతాంబర్‌దాస్ కోరారు

కర్నాటక మంత్రి శ్రీ బసవలింగప్ప రాజీనామా

న్యూఢిల్లీ డిసెంబరు 7

కర్నాటకలో నూతన మంత్రి వర్గాన్ని ముఖ్యమంత్రి శ్రీ దేవరాజ్‌ఉర్స్ ఏర్పాటు చేయటానికి వీలుగా మున్సిపల్ శాఖ మంత్రి శ్రీ బి బసవలింగప్ప నిన్న రాజీనామా చేశారు

మొత్తం 20మంది మంత్రులలో 19 మంది మంత్రులు నిన్న రాజీనామా చేసిన విషయం పాఠకులకు విదితమే

విద్యార్థుల ఆందోళనకు దారితీసేవిధంగా కన్నడ సాహిత్యానికి వ్యతిరేకంగా ప్రకటనలుచేసిన శ్రీ బసవలింగప్ప నిన్న ఇక్కడికి వచ్చిన ముఖ్యమంత్రి ఉర్సును కలుసుకున్నారు

నేపాల్‌లో భారత కొత్తరాయబారి

ఖాట్మండ్ డిసెంబరు 6

ఖాట్మండ్‌లో కొత్తగా నియమించిన భారత రాయబారి ఎం కె రసగోత్రా రేపు శనివారం నాడు యిక్కడికివచ్చి నకనీయాత్మకతను స్వీకరిస్తారని తెలియచెప్పింది

లోగడ నిర్ణయించిన దానికంటె ముందుగానే ఆయన ఖాట్మండ్ వెళ్ళుతున్నారు.

సరుకు తయారుగా నున్నది.
దేవిదయాల్ యొక్క
ఎండోసుల్ఫాన్ 4% డస్ట్
ఎండోసుల్ఫాన్ 35% ఇ.సి.
డిడిటి 25% ఇ.సి
పెరాథియోన్ 2% డస్ట్
పెరాకాంబి ఇ.సి
సల్ఫర్ 80%
తడి పొడుగు
ఎండ్రిన్ 20% ఇ.సి
ఒక శక్తివంతమైన క్రిమిసంహారిణి, వివిధ శ్రేణిగల పంటల క్రిములు & తెగుళ్లను అరికట్టును



సంప్రదించండి
దేవిదయాల్ (సేల్స్) ప్రైవేట్ లిమిటెడ్
మల్బిరామ్ గుప్త మిల్స్ ఎస్టేట్
కె రోడ్, బొంబాయి 10

Deep Design D/9

డిపోలను సంప్రదించండి:
ఆశ ఎంటర్ ప్రైజెస్,
పోస్టుబాక్స్ నెం 409, బకింగ్‌హాంపేట విజయవాడ-2.
టెలిఫోన్ : 74428. 74188
40/30 పార్కురోడ్, కర్నూలు. టెలిఫోన్ : 14765.

విశాలాంధ్ర

1973 డిసెంబరు 8 శనివారం

ఎరువుల కొరత

ప్రణాళికా సంఘం అంచనాలను, మొన్న రాజ్యసభలో కేంద్ర వ్యవసాయ మంత్రి షింథే వెల్లడించిన విషయాలను పరిశీలిస్తే ప్రస్తుతం రాబీ సీజన్‌లో ఏర్పడే ఎరువుల కొరతవల్ల ప్రమాదకర పరిణామాలు సంభవించే సూచనలు స్పష్టం అవుతాయి 1973-74 సంవత్సరంలో ఎరువుల కొరత 50 శాతం వుంటుందని ప్రణాళికా సంఘం అంచనా వేయగా ప్రస్తుత రాబీ సీజన్‌లో ఎరువుల లభ్యం మరో 30 శాతం పడిపోయే అవకాశం వుందని షింథే ప్రకటించారు 1973-74 సంవత్సరంలో 25 లక్షల టన్నుల నత్రజని ఎరువులు ఉత్పత్తి చేయాలన్న లక్ష్యానికి తీవ్ర విఘాతం కలిగింది ఫలితంగా 11 62 లక్షల టన్నులు నత్రజని ఎరువులు ఉత్పత్తి కాగలవట ఫాస్ఫేటు ఎరువుల పరిస్థితి కూడా యిలాగే వుంది దీని ఉత్పత్తి లక్ష్యం 9 లక్షల టన్నులు కాగా తీరా చేతికందేది 3 5 లక్షలు మాత్రమేనని భావించబడుతున్నది.

మూడు మాసాల క్రితం ప్రణాళికా సంఘం ఎరువుల ఉత్పత్తిపై ఒక సర్వే జరిపింది. 12 లక్షల టన్నుల నత్రజని ఎరువులు, 4 లక్షల టన్నుల ఫాస్ఫేటు ఎరువులు ఉత్పత్తి కాగలవని అంచనా వేసింది అయితే యీ మూడు మాసాల ఉత్పత్తి క్రమం చూస్తే యీ అంచనాలు గూడా తల్లక్రిందులవుతున్నాయి. నత్రజని ఎరువులు ఉత్పత్తి మరో 50 వేల టన్నులు ఫాస్ఫేటు ఎరువులఉత్పత్తి మరో 38వేల టన్నులు పడిపోతుందట

ఇవి దిగదీసే పరిణామాలు కాక మరేమిటి? అధికోత్పత్తి కొనసాగడానికి వీలుగా, పంట దిగుబడిపై ఎరువులకొరత ప్రభావం లేకుండా చేసేందుకు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకొన్నదని స్వవసాయ శాఖామాత్యులు ఒక ప్రక్క చెబుతున్నారు నిజంగా అలాంటి చర్యలు తీసుకుంటే యీ కొరత లేమిటి? యీ కొదువ లేమిటి? ఎరువుల కొరత మూలంగా పంట దిగుబడి పడిపోవడన్న అమాత్యుల అభిప్రాయం ఆయనకు పంటిణీఆత సంతృప్తిని కలిగించవచ్చు నేమో కాని ఉత్పత్తి పంపిణీ విధానాల్లో పరిచయంవున్న వారికి మాత్రం ఆమోదయోగ్యంగా వుండబాలదు

లక్ష్యంగా పెట్టుకున్న ఉత్పత్తిని సాధించడానికి వీలైన ఉత్పత్తి శక్తిని నిర్మించడంలోనూ, ఉన్న ఉత్పత్తి శక్తిని పూర్తిగా ఉపయోగించడంలోనూ కేంద్రప్రభుత్వం విఫలమైందీ కాదని చెప్పగలరా? ఎరువుల కర్మాగారాలు తమకున్న శక్తిలో 70 శాతాన్ని, కొన్ని సందర్భాల్లో 60 శాతాన్ని మాత్రమే ఉపయోగించుకోగలిగాయన్న అంచనాలను తిరస్కరించగలరా?

సత్రజని

[illegible] టన్నుల నత్రజని ఫాస్ఫేట్ ఎరువులు అవసరమౌతాయి ఈ కొరత విధానాలే కొనసాగితే అధికోత్పత్తి సాధించడం సాధ్యమేనా? ఆహార ధాన్యాలకు పరాయి దేశాలను బ్రతిమాలే దౌర్భాగ్యస్థితి తప్పుతుందా?

నీటి పారుదలసౌకర్యాలు అధికమై, అధికరాబడి పంట డాల వాడకం రోజు రోజుకూ పెరుగుతున్న యీ దశలో అతి ప్రధానమైన ఎరువుల విషయంలో అలక్ష్యం యేమాత్రం క్షంతవ్యం కాదు ఎరువుల అధికోత్పత్తి, సక్రమ పంపిణీ విధానంలో సమూలమైన మార్పులు అవసరం

సోషలిస్టుదేశాలతో స్నేహం

భారత విదేశాంగ విధానంలో ప్రధానాంశమని శ్రీమతిగాంధీ వెల్లడి

కంకర్జ్ డిసెంబరు 8

"సోవియట్ యూనియన్ ఇతర సోషలిస్టు దేశాలతో స్నేహం భారత విదేశాంగ విధానంలోని ప్రధానాంశాలలో ఒకటి" అని ప్రధాని శ్రీమతి గాంధీ అన్నారు

భారత - సోవియట్ సహకార మండలి సహకారంపై ఈనెల 15న ఇక్కడ జరగనున్న సెమినార్ సన్నాహక కమిటికి అమె సందేశం పంపారు

ఈ దేశాలతో సహకారం మనకు ప్రయోజనకరం శాంతియుత సహజీవనానికి అంతర్జాతీయ సుస్థిరతకుకూడా ఇది తోడ్పడుతుంది

సోవియట్, సోషలిస్టుదేశాలతో మన సంబంధాలు సున్నితంగా క్రమంగా పెరుగుతూ, ఈ సంబంధాలు క్రమంగా మరింత బలోపేతం అవుతాయని మనం ఆశించవచ్చు" అని తెలిపారు

సన్నాహక కమిటీ గౌరవాధ్యక్షులు శ్రీ సిద్ధార్థశంకర్ రే నేడిక్కడ సందేశాన్ని పత్రికలకు విడుదలచేశారు

మధుర నూనెశుద్ధి కర్మాగారంపై ఒప్పందం

మధుర నూనెశుద్ధి కర్మాగారానికి సంబంధించిన 3 కోట్ల ఒప్పందంపై భారత్‌పోలండ్‌ల మధ్య నేడు న్యూఢిల్లీలో సంతకాలు జరిగాయి

1975 జనవరికల్లా దీని నిర్వహణను పోలండ్ సమర్పిస్తుంది.

రు 800 కోట్లకుపైగా అర్థమ్యే ఈ కర్మాగారం 1978 మధ్యలో ప్రారంభించబడుతుంది ఇది ఏటా 60 లక్షల జనుల నూనె శుద్ధి చేస్తుంది

భారత్-జెక్ వాణిజ్య ఒప్పందంపై సంతకాలు

న్యూఢిల్లీ, డిసెంబరు 6

1974 లో భారత్-జెకోస్లొవేకియాల మధ్య రు 150 కోట్ల వాణిజ్యం జరిగే ఒప్పందంపై రెండుదేశాలు నేడిక్కడ సంతకాలు చేశాయి

ఫిబ్రవరి చివరిలో యు. పి. ఎన్నికలు

లక్నో, డిసెంబర్ 6

ఉత్తరప్రదేశ్ శాసనసభ అరవ సార్వత్రిక ఎన్నికలు ఫిబ్రవరి - 24 26 తేదీలలో జరగవచ్చునని తెలుస్తున్నది

ఈ రాష్ట్రానికి ఎన్నికల తేదీలను రాష్ట్రప్రభుత్వం ఎన్నికలకమిషన్‌కు సూచించింది ఎన్నికల సమయ వర్గాలు తెల్పాయి రాష్ట్రమంతటా ఎన్నికలు రెండురోజులలోనే పూర్తి కావాలనికూడ ప్రభుత్వం సూచించింది 1969లో ఎన్నికలు నాలుగురోజులు జరిగాయి

3 పార్టీల సంఘటన

లక్నో, డిసెంబరు 6

భారతీయ క్రాంతిదళ్ సంస్థాంగ్ సంయుక్త సోషలిస్టుపార్టీలు ఎన్నికలలోకలిసి పోటీ చేసేందుకు సంఘటనగా ఏర్పడినట్లు నేడిక్కడ ప్రకటించారు

మూడు పార్టీల తరఫున విడుదల చేసిన ప్రకటనలో జాతీయ ప్రయోజనాల దృష్ట్యా సంఘటన ఏర్పాటు చేసుకోవలసి వచ్చిందని తెల్పారు

బి కె డి అధ్యక్షులు శ్రీ చరణ్ సింగ్ నాయకత్వాన యీ మూడుపార్టీలు కలసి పోటీ చేసి, ఆయన నాయకత్వాన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాయట

బి కె డి ఎన్నికల చిహ్నంపైనే మూడు పార్టీల అభ్యర్థులు పోటీ చేస్తారు.

కమలాపతి త్రిపాఠి ఎన్నికయ్యే సూచన

ముఖ్యమంత్రి పోటీనుండి నిండికేట్ అభ్యర్థి ఉపసంహరించుకోవటంతో కేంద్ర మంత్రి శ్రీమతి కమలాపతి త్రిపాఠి శాసనసభ నియోజకవర్గంనుండి రాజ్యసభకు ఏకగ్రీవంగా ఎన్నికయ్యే అవకాశాలు ఏర్పడ్డాయి

పోటీనుండి నిండికేట్ అభ్యర్థి శ్రీహరి శరణ్‌సింగ్ ఉప సంహరించుకోవటంతో కేంద్ర కార్మిక ప్రదాన మంత్రి శ్రీమతి కమలాపతి త్రిపాఠి శాసనసభ నియోజకవర్గంనుండి రాజ్యసభకు ఏకగ్రీవంగా ఎన్నికయ్యే అవకాశాలు ఏర్పడ్డాయి

శ్రీ విగం ఉపసంహరణ ముఖ్యమంత్రి శ్రీ బహుగుణకు విజయమని, రానున్న శాసనసభ ఎన్నికలపై దీని ప్రభావం వుండుందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నట్లు యు. యన్ ఐ తెలుపుతోంది

క్రూడాయిల్ ధర పెరిగే సూచన

భారత్ ఆందోళన

న్యూఢిల్లీ, డిసెంబర్ 6

మూడో కొరత తీవ్రంగావున్న యీ దశలో క్రూడాయిల్ అమ్మకానికి వేలంపద్ధతి ప్రవేశపెట్టాలని మూడో ఉత్పత్తిదేశాలు నిర్ణయించడంవల్ల భారత్ అదికాస్తా ఆందోళన వ్యక్తంచేశారు

ఈ నిర్ణయంవల్ల క్రూడాయిల్ ధర పెరిగే సూచన వుంది

క్రూడాయిల్ కొనుగోలుదారులు డిసెంబర్ 10 లోపు సెంట్రల్ పెట్రోలియం నేషనల్ ఇరానియన్ ఆయిల్ కంపెనీ విన్న వ్యక్తంచేసి వచ్చారు ఈ విషయం తెలిసింది

దీనితో ప్రపంచ మార్కెట్‌లో మూడో కొనేందుకు భారత్‌వంటి వర్ధమానదేశాలు అమెరికా జపాన్‌వంటి అభివృద్ధిచెందిన దేశాలతో పోటీ పడవలసి వస్తుంది

అయితే క్రూడాయిల్‌కు సంబంధించి ముందుగా భారత్ చేసుకున్న ఒప్పందాలు పాటించబడతాయని తెలుస్తోంది అయితే వేలంపాటలోని ధరల ప్రాతిపదికగానే ఈ సరఫరాల రేటు ఉంటుంది

పోలీరేలియా ఇరాక్‌లు కూడా ఇదే పద్ధతిని అనుసరిస్తున్నా యన్నట్లు మూడోదేశాలు అందాయి ఈ మూడు దేశాలనుండే భారత్‌కు క్రూడ్ సరఫరాలు అందుతున్నాయి

భారత్ రానున్న ఇరాన్ విదేశాంగ మంత్రితో ఈ విషయంపై చర్చలు జరగవచ్చును

రు. 115 కోట్ల రుణ సేకరణ

ప్రభుత్వ ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబరు 6

ప్రస్తుత సంవత్సరంలోటు ఆర్థిక వ్యవస్థను తగ్గించే దిశలో భాగంగా రు 115 కోట్ల విదేశీ రుణాలను సేకరించినట్లు భారత ప్రభుత్వం నేడు ప్రకటించింది

దీనితో యీ ఏడాది మొత్తం రు 400 కోట్లు సేకరించబడితాయి గత మే, జూలైల్లో రు 354 60 కోట్ల చెల్లింపులు జరిగాయి ప్రస్తుతం రు 126 కోట్ల చెల్లింపులు జరుగుతాయి పై బడ్జెట్ అంచనాకు మించిన అదనపు చెల్లింపులు దాదాపు రు 154 కోట్లు వుంటాయి

క్రోయంబత్తూరు ఉపఎన్నికలపై శిక్షామరాజు చర్చలు

కోయంబత్తూరు డిసెంబరు

కాంగ్రెసేతర ఎన్నికల పద్ధతిని పరిశీలించేందుకు త్వరలో జరుగనున్న కోయంబత్తూరు లోక్‌సభ శాసనసభల ఉపఎన్నికలకు పరిశీలకులుగా ఆదేశాలను గురించి సంతకేలి నాయకులు శ్రీ కామరాజ్ గత రెండు రోజులుగా తన పార్టీవారితో చర్చలు జరుపుతున్నారు

పాండిచ్చేరి, తమిళనాడులో పిట్ట పంచిన ఎవయమే కొద్దిరోజులో ఇక్కడికి వస్తున్న ఎవాని రాయదారితో కామరాజ్ చర్చలు జరుపుతారు

నూజివీడు తేలప్రోలుల మధ్య జంట రైల్వే మార్గం

విజయవాడ, డిసెంబరు 6

నూజివీడు తేలప్రోలు జంట రైల్వే మార్గానికి దక్షిణ మధ్య రైల్వే చీఫ్ ఆపరేటింగ్ సూపరింటెండెంట్ శ్రీ కె యస్ దాస్‌గుప్తా నేడు ప్రారంభోత్సవం చేశారు

నేడు యీ సెక్షన్‌లో గూడ్సురైళ్ళ రాకపోకలు ప్రారంభమవుతాయి

ప్రారంభోత్సవ సభకు డివిజనల్ సూపరింటెండెంట్ శ్రీ పి వి సోమయాజులు అధ్యక్షత వహించారు

డిప్యూటీ చీఫ్ ఇంజనీర్ శ్రీ మీర్‌లియాకత్‌అలీ స్వాగతం పలికారు

పదికిలోమీటర్ల తేలప్రోలు నూజివీడు సెక్షన్ నిర్మాణానికి రు 68 లక్షల వ్యయమయింది. విజయవాడ - నిడదవోలు జంట రైల్వే మార్గం పూర్తి గావటానికి మరో నెల్లూర్ ఎనిమార్గమే పూర్తికావలసి వుంది. ఈ నెల 26 కల్లా పూర్తికాగలదు

(పి వి)

భారత ప్రభుత్వ విధానాలు

నంబూద్రిపాద్ హర్షం

కన్నూర్, డిసెంబర్ 6

సోవియట్‌తో సంబంధాలు మరింతగా పెంపొందించుకొంటూ, చైనాతో సత్సంబంధాలను ఏర్పరచుకోవడానికి భారత ప్రభుత్వ విధానాలు సిద్ధంగా ఉన్న భారత ప్రభుత్వ విధానాలపట్ల మార్క్సిస్టుపార్టీ నాయకుడు శ్రీ నంబూద్రిపాద్ నేడిక్కడ హర్షం ప్రకటించారు

భారత ప్రభుత్వ యత్నాలు దేశంలో అమెరికన్ సామ్రాజ్యవాదుల ప్రభావాన్ని తగ్గించడానికి తోడ్పడతాయని ఆయన ఒక పత్రికాగోష్ఠిలో చెప్పారు

కాంగ్రెస్‌పార్టీవట్ల సోవియట్ వైఖరిలో ఉచ్చదశమైన మార్పు ఉన్నదని నంబూద్రిపాద్ అంటూ. సోవియట్ కమ్యూనిస్టుపార్టీ ప్రధానకార్యదర్శి బ్రెజ్నెవ్, కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ ఎస్ డి. శర్మ మధ్య జరిగిన సమావేశం వంటిది గతంలో సోవియట్ సాయుధ బారత్ బందర్శనం వంటి దృశ్యం ఎప్పుడూ జరగలేదన్నారు.

అచ్యుతమీనన్, కరుణానిధి ఢిల్లీ పయనం

మద్రాసు, డిసెంబరు 7

తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి, పరిశ్రమల మంత్రి శ్రీ యస్ మాధవన్ రేపు ప్రారంభంకానున్న భారతీయ అభివృద్ధి మండలి సమావేశానికి హాజరయేందుకు నేడిక్కడనుండి ఢిల్లీకి బయలుదేరి వెళ్ళారు

కేరళ ముఖ్యమంత్రి శ్రీ అచ్యుతమీనన్ కూడా అదే విమానంలో ఢిల్లీ వెళ్ళారు

కరుణానిధిపై భక్తవత్సలం విమర్శ

మద్రాసు డిసెంబరు 7

శ్రీ కరుణానిధి విద్యార్థులవల్ల తన వైఖరికి మార్పుకోసమన్నా హర్షకోలాలే లేదా తన పదవికి రాజీనామా యివ్వనన్నా యివ్వాలి" అని తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి శ్రీ భక్తవత్సలం నేడు స్పష్టీకరించారు

స్కూళ్ళనూ, కాలేజీలనూ మూసివేయడం సమస్యకు పరిష్కారం కాదు అని శ్రీ భక్తవత్సలం అన్నారు

శ్రీ కరుణానిధి విద్యార్థులవల్ల అసహనం వైఖరి నవలంబిస్తున్నారు ఈ వైఖరి ఏ విధంగానూ తోడ్పడదని శ్రీ కరుణానిధి తనను వదగొట్టడానికి ప్రతిపక్షపార్టీలు విద్యార్థులను ఉసి గొల్పుతున్నాయని చేసిన ఆరోపణకు సమాధానం మిస్తూ శ్రీ భక్తవత్సలం పై విధంగా అన్నారు

శ్రీ కరుణానిధి విద్యార్థి వ్యతిరేక, కార్మిక వ్యతిరేక పాసిస్టు మనస్తత్వం కల వ్యక్తి అని శ్రీ భక్తవత్సలం అన్నారు అయనకు ఏకీభవించడం స్వతంత్రంగా ఆలోచించడం గిట్టదు గిట్టకనే స్వతంత్ర ఆలోచనా శక్తి ఉన్న విద్యార్థులైన అయన ప్రస్తుతం యింత అపహాస్యం చూపడం" అన్నారు

బాలల పుస్తకాల ప్రదర్శన రేపటి నుండి

ఎలమంచిలి, డిసెంబరు 7

బాల బాలికల పుస్తక ప్రదర్శన స్థానిక భారత మహిళా మండలిలో యీనెల 9 వ తేదీ నుండి 16 వ తేదీ వరకు విశాలాంధ్ర ప్రచురణాలయం ఆధ్వర్యాన జరగనున్నది

పబ్లిషింగ్ హౌస్ మానేజర్ శ్రీ పి పి పి బోస్ నేడిక్కడ పత్రికా విలేకరులకు సమావేశంలో యీ విషయాన్ని వెల్లడించారు

విశాలాంధ్ర విజ్ఞాన సమితి కార్యదర్శి శ్రీ పొన్నం వీరరాఘవయ్య యీ సమావేశానికి హాజరయ్యారు

ప్రదర్శనలో వేయి పుస్తకాలను ప్రదర్శిస్తారు వీటిలో 200 తెలుగు పుస్తకాలు, సోవియట్ ప్రచురించిన పిల్లల పుస్తకాలు 70 వుంటాయి మిగతావి అమెరికా, బ్రిటన్, జపాన్ ప్రచురణ సంస్థలు ప్రచురించినవి. ప్రదర్శన కాలంలో పుస్తకాలు కొనుగోలుపై పది శాతం కమిషన్ యిస్తారు.

ఈ నెల 9 వ తేదీ సాయంత్రం నాలుగు గంటలకు ప్రదర్శన ప్రారంభమవుతుంది బాల సాహిత్యంలో కృషిచేసిన శ్రీ బి. వి నరసింహారావు, శ్రీ ఎడిత కామేశ్వరరావు శ్రీ మద్దులూరి రామకృష్ణలు ఈ ప్రారంభోత్సవ సభకు హాజరవుతారు

తెలుగునాట పిల్లల పుస్తకాల ప్రచురణ వివిధ కారణాల వలన చాలా తక్కువగా వున్నది పాఠశాలలుగాని, గ్రంథాలయాలుగాని పిల్లల పుస్తకాల కొనుగోలువల్ల అసక్తి కనబడటం లేదు పిల్లలలో చదవాలనే శక్తి పెంచడానికి యింతకు ముందు ప్రచురణలు లోపభూయిష్ఠమవ్వడమే యీ ప్రదర్శనలు ఏర్పాటు చేసినట్లు శ్రీ పోస్ తెల్పారు ఈ ప్రదర్శన పరిశీలించిన హైద్రాబాద్‌లో యిదే విధమైన ప్రదర్శనను ఏర్పాటు చేయాలని యోచిస్తున్నామన్నారు.

పిల్లల పుస్తకాలతోపాటు పాపులర్ సైన్సు పుస్తకాలను కూడ యీ ప్రదర్శనలో వుంచుతారు ఎనిమిదవ తేదీనుండి రోజూ రాత్రి గం 7-30 నుండి 8 గంటల వరకు సోవియట్ బాల చిత్రప్రదర్శన ఏర్పాటు చేయబడింది

(వి వి)

అక్రమిత అరబ్ ప్రాంతాల్లో సహజ వనరులు

ఇజాయిల్ వినియోగించుకోరాదని ఐ. రా. స. ఆర్థిక కమిటీ తీర్మానం

ఐ రా స డిసెంబరు

అక్రమిత అరబ్ ప్రాంతాలలో మానవ సహజ వనరులను వినియోగించుకోవడాన్ని ఇజ్రాయిల్ వెంటనే ఆపివేయాలని కోరుతూ ఐ రా స ఆర్థిక కమిటీ నేడిక్కడ తీర్మానించింది

ఈ తీర్మానానికి అనుకూలంగా 91 ఓట్లు రాగా 5 దేశాలు మాత్రమే ప్రతికూలంగా ఓటుచేశాయి

అమెరికా ఇజ్రాయిల్ బొలీవియా బికాస్టా దార్బడాస్ దేశాలు ప్రతికూలంగా ఓటుచేశాయి 27 దేశాలు ఓటింగ్‌లోపాల్గొనలేదు

కీన్యా మలగాసి, మలేషియా, పాకిస్తాన్, యుగోస్లావియా దేశాలు తీర్మానాన్ని ప్రవేశపెట్టాయి

సూయజ్ వద్ద విమాన సంఘర్షణ

కైరో, డిసెంబరు 6

సూయజ్‌కు సమీపాన ఇజ్రాయిల్ ఈజిప్టు విమానాల మధ్య పోరాటం జరిగింది

శత్రువు విమానాన్ని కూల్చివేసినట్లు రెండు పక్షాలూ ప్రకటించాయి తమ విమానాలన్నీ సురక్షితంగా తిరిగి వచ్చినట్లు రెండు పక్షాలూ చెప్పాయి

ఇజ్రాయిల్ తెలుపు తాము ఎనిమిదవ విమానాన్ని కోల్పోయామని చెప్పగా, ఈజిప్టు మిగ్-21 ను కూల్చివేసినట్లు టెల్‌అవీవ్ సైనికవర్గాలు ప్రకటించాయి

సైనికవర్గాలు తెలిపి ప్రారంభించిన విషయం ప్రకారం అమెరికావిదేశాంగమంత్రి కిసింజర్‌తో తన్వంతకై రక్షణ మంత్రి మోషే డయాన్ వాషింగ్టన్ వెళ్ళనున్నారని ఇజ్రాయిల్ అధికారులు ప్రకటించిన తర్వాత యీ విమానాల ఘర్షణ జరిగింది.

కాంబోడియాపై ఐ.రా.స. నిర్ణయం వాయిదా

ఐరాస, డిసెంబరు 6

కాంబోడియాలో అమెరికా అనుకూల లాన్‌నాల్ కీలుబొమ్మ ప్రభుత్వాన్ని బహిష్కరించి సిహనోక్ ప్రవాస ప్రభుత్వాన్ని గుర్తించాలని అంశంపై నిర్ణయాన్ని వచ్చే ఏడాదికి వాయిదా వేస్తూ 61 - 50 ఓట్లతో ఐ రా స జనరల్ అసెంబ్లీ గత రాత్రి నిర్ణయం చేసింది

21 దేశాలు ఓటింగ్‌లో పాల్గొనలేదు ఇలా వాయిదా పడడం అమెరికా, లాన్‌నాల్ ప్రభుత్వాలకు రాదాపు విజయంగానే భావించబడుతోంది ప్రవాస ప్రభుత్వానికి అధికారం ఇవ్వడం ఐ రా సలో మెజారిటీ సాంప్రదాయం అవుతుందని చాలా అయితే కొన్ని అమెరికాలోని కొన్ని చిన్న అమెరికా దేశాలు వాదించాయి పైగా ఆస్ట్రేలియా తదితర 31 దేశాలు [illegible] తీర్మానం ప్రవేశపెట్టాయి

ఫ్రెంచ్‌లు విజ్ఞప్తి

గత వేసవిలో పసిఫిక్‌లో మురురోవా అటాల్‌పై అణుపేలుళ్ళు జరగనప్పుడు అణ్వాయుధ ప్రయోగాలు చేయబోవనీ జపాన్ జనరల్ అసెంబ్లీ ప్రత్యేక కమిటీ కోరింది.

నౌకా స్థావర సౌకర్యాలను సోవియట్ కోరలేదు

మిత్రదేశాల మధ్య విభేదాలుపుష్టించేందుకే పశ్చిమదేశాల్లో ప్రచారం జరుగుతున్నదని శ్రీ స్వరణ్‌సింగ్ స్పష్టీకరణ

న్యూఢిల్లీ డిసెంబర్ 6 అన్నారు

"సోవియట్ యూనియన్ ఎటువంటి నౌకా స్థావర సౌకర్యాలను కోరలేదు భారతదేశం వారికి నౌకా, యితర సౌకర్యాలను కల్పించనూలేదు" అని విదేశాంగమంత్రి శ్రీ స్వరణ్ సింగ్ నేడు రాజ్యసభలో ప్రకటించారు

అంతర్జాతీయ పరిస్థితిపై సభలో రెండు రోజులపాటు జరిగిన చర్చకు సమాధానమిస్తూ నౌకా సౌకర్యాలపై అమెరికా, యితర పశ్చిమ దేశాలలో జరుగుతున్న ప్రచారం పూర్తిగా నిరాధారమయినదని అన్నారు

ఇటువంటి ప్రచారాన్ని పూర్తిగా తిరస్కరిస్తున్నామ అని స్పష్టం చేశారు

ఎన్నిమ దేశాల సన్నిధులలో వస్తున్న ఇటువంటి వార్తలు రెండు మిత్రదేశాలమధ్య ఒక రకమయిన దురభిప్రాయను సృష్టించే చందుకు ఉద్దేశించబడింది దీనివల్ల అప్రమత్తతతో వుండాలి

సోవియట్ యూనియన్ ఎప్పుడూ నౌకా స్థావర సౌకర్యాలను కోరలేదు భారతదేశం ఇవ్వనూ లేదు ఈ విషయం ఇటీవల ఎంతకాలం చేసిన ఒప్పందాలనిరూపిస్తాయి

మన ప్రయోజనాలేమిటో మాకు తెలుసు భేదాభిప్రాయాలు, దురభిప్రాయాలను సృష్టించే ఏ ప్రయత్నాన్నైనా గట్టిగా తిరస్కరిస్తాం

భారత్ సోవియట్ మైత్రిలో ఎటువంటి నైతిక స్వభావం లేదు అని స్పష్టంచేశారు

పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో గిల్గిట్ ఇటీవల చేసిన ప్రకటనలను ప్రస్తావిస్తూ ఈ విషయంపై పాక్ విదేశాంగమంత్రి అజీజ్ అహ్మద్‌కో వర్తమానం పంపినట్లు చెప్పారు. భారత దేశంలో స్నేహసంబంధాలను పెంచుకోవాలని, పిల్లా బప్పంతాన్ని చిత్తశుద్ధితో అమలుపరచాలని పాకిస్తాన్ బాంధవ్యం కుదురుతుందని అజీజ్ అహ్మద్ తెల్పారని శ్రీ స్వరణ్‌సింగ్ ప్రకటించి తెలిపారు.

అమెరికాతో సంబంధాలు

అమెరికాతో సంబంధాలను పేర్కొంటూ 1971 తర్వాత రెండు దేశాల సంబంధాలు మెరుగుపరచుకునేందుకు ప్రయత్నాలు జరిగాయన్నారు

వర్తమాన ప్రపంచంలో భారతదేశానికి ప్రత్యేక ప్రాధాన్యత వున్నదని అమెరికా విదేశాంగ మంత్రి హెన్రీ కిసింజర్ చేసిన ప్రకటనను భారత్ గుర్తించిందని తెలిపారు

ఏ యల్ 480 నిధుల సమస్య పరిష్కారానికి సంతృప్తికర పురోగతి సాధించబడుతుందని రెండు పక్షాలకు సంతృప్తికరంగా త్వరలో సమస్య పరిష్కారం అవుతుందని అన్నారు

పాకిస్తాన్, చైనాతో సంబంధాలు మెరుగుపరచుకునేందుకు భారతదేశం యత్నిస్తున్నదని, అయితే యివి పరస్పర ప్రయత్నాల ఆధారంగా జరగాలని అన్నారు

